ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnol,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 01 సంచిక -280 పేజీలు - 08 వెల - 06/- శనివారం 11 జనవరి 2025

## సొంతూళ్లకు పయనం...

2లో

- సంక్రాంతికి సొంతూళ్లకు హైదరాబాద్‌వాసుల పయనం...
- టోల్‌గేట్ల వద్ద రద్దీ పండుగకు సొంతూళ్లకు బయలుదేరిన నగరవాసులు
- బస్సులు, రైళ్లు, విమానాలు, కార్లలో పండుగకు హైదరాబాద్ వాసులు
- పంతంగి టోల్ గేట్ వద్ద బారులు తీరిన కార్లు, ఇతర వాహనాలు




# గత పాలనలో అన్ని రంగాల్లో పతనావస్థ..!!

### నరెడ్కో ప్రాపర్టీ షోలో సిఎం చంద్రబాబు నాయుడు

**రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు**

**బ్రాండ్ ఏపికి మళ్లీ మహర్దశ పట్టిస్తున్నాం**

**నిర్మాణరంగానికి ప్రత్యేక ప్రోత్సాహం**



గుంటూరు,జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):–
గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రయిక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. మిగతాది 2లో...



2లో

## పరువు నష్టం కేసులో రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

2023లో వీరసావర్కర్‌ను ఉద్దేశించి లండన్‌లో రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
పరువు నష్టం కేసు వేసిన సావర్కర్ మనవడు సత్యకి సావర్కర్
రూ.25 వేల పూచీకత్తు బాండ్‌పై రాహుల్ గాంధీకి బెయిల్

## త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్యగణనకు శ్రీకారం

**స్కిల్ డెవలప్‌మెంట్‌పై అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష**

**జీవితకాలం ఉపయోగపడేలా స్కిల్ సెన్సస్ డాటా ఉండాలని మంత్రి సూచన**

**మంగళగిరి అనుభవాలతో మరింత అర్థవంతంగా సేకరణ**



జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):–
రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే స్కిల్ సెన్సస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. దేశంలోనే తొలిసారిగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ విధివిధానాలపై స్కిల్ డెవలప్ మెంట్ శాఖ అధికారులతో మంత్రి లోకేశ్ ఉండవల్లి నివాసంలో సమీక్షించారు. మంగళగిరిలో చేపట్టిన నైపుణ్యగణన అనుభవాలను పరిగణనలోకి తీసుకొని మరింత అర్థవంతంగా, సులభతరంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ చేపట్టాలని అన్నారు. స్కిల్ సెన్సస్ ద్వారా సేకరించిన డాటా యువతకు జీవితకాలం ఉపయోగపడేలా ఉండాలని సూచించారు. మిగతాది 2లో...

## తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా వైకుంఠద్వార దర్శనం

**వైష్ణవాలయాలకు పోటెత్తిన భక్తజనం**

**తిరుమలలో శోభాయమానంగా పుష్పాలకంకరణ**

**స్వర్ణరథం ఊరేగింపులో పాల్గొన్న భక్తులు**



3లో

## చెవిరెడ్డికి హైకోర్టులో షాక్.. క్వాష్ పిటిషన్ కొట్టివేత

పిటిషన్ ను తోసిపుచ్చిన ఏపీ హైకోర్టు
బాలికపై అత్యాచారం జరిగిందంటూ చెవిరెడ్డి వ్యాఖ్యలు
చెవిరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు




2లో

## ఐదేళ్లలో చేయలేని పనులు.. ఆరు నెల్లలో చేసి చూపాం

**కూటమి ప్రభుత్వం ..ప్రభుత్వ విజయం**

**ఈ బలం వల్లనే రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి**

**తిరుమల ఘటనతో సంక్రాంతి సంబరాలకు బ్రేక్**

**గోకులాలను సంరక్షించుకోవాల్సి ఉంది**

**ప్రభుత్వ డెయిరీలను దెబ్బతీసిన జగన్**

**పిఠాపురం పర్యటనలో డిప్యూటి సిఎం పవన్ వెల్లడి**



కాకినాడ,జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):–
తనకు పని చేయడం తప్ప విజయం గురించి తెలియదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అటువంటి తనకు పిఠాపురం ప్రజలు ఘన విజయం ఇచ్చారని.. తన గాయాలకి పిఠాపురం ప్రజలు మందు వేశారని కొనియాడారు. జన్మంతా పిఠాపురం ప్రజలకి రుణపడి ఉంటానని తెలిపారు. పిఠాపురం పర్యటనలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మీ బలం వలన రెండు లక్షల 8 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. మిగతాది 2లో...

## క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు!



: తొక్కిసలాట ఘటనపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు
క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారని వ్యాఖ్య
ఎవరో ఏదో మాట్లాడారని స్పందించాల్సిన అవసరం లేదన్న బీఆర్ నాయుడు
విచారణను త్వరగా పూర్తి చేయాలని సీఎంను కోరుతామన్న టీటీడీ ఛైర్మన్

2లో

# రియల్‌ఎస్టేట్ రంగం అభివృద్ధికి కృషి

## : రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



విజయవాడ,జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):- ): రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, గత ఐదేళ్లలో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని అన్నారు. భవన నిర్మాణాలు, లే అవుట్లు అనుమతులను సులభతరం చేస్తూ జీవోలు జారీ చేశామని చెప్పారు. దేశంలోని 10 రాష్ట్రాల్లో అధ్యయనం చేసి సరళమైన నిబంధనలు రూపొందించామని తెలిపారు. లే అవుట్‌లలో రోడ్లను 12 మీటర్ల నుంచి 9 మీటర్లకు తగ్గించామన్నారు. 15 మీటర్లలోపు భవనాలు నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేకుండా లైసెన్సెడ్ సర్వేయర్‌కు బాధ్యతలు అప్పగిస్తున్నామని తెలిపారు. రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. భవన నిర్మాణాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సింగిల్ విండో విధానం అమల్లోకి తెస్తున్నామని, ప్రాపర్టీ షోలో నిర్వహణ ద్వారా కొనుగోలుదారులకు అవగాహన వస్తుందన్నారు. ప్రతి ఏటా రెండు సార్లు రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో సమావేశం అవుతానని, ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. కాగా భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతులకు సంబంధించి నిబంధనలను సులభతరం చేస్తూ ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ బిల్డింగ్ రూల్స్ -2017, ఏపీ ల్యాండ్ డెవలప్మెంట్ రూల్స్ - 2017లో సవరణలు చేస్తూ వేర్వేరుగా ప్రభుత్వం జీవోలు జారీ చేసింది. ఇందుకు సంబంధించి మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా భవన, లే అవుట్ల అనుమతుల్లో మార్పులు తీసుకువచ్చామని అన్నారు. ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం పెరిగేలా కీలక సంస్కరణలతో ఉత్తర్వులు జారీ చేశామని మంత్రి నారాయణ తెలిపారు. సంక్రాంతి కానుకగా బిల్డర్లు, డెవలపర్లు, ప్రజలకు అనుకూలంగా ఉండేలా నిబంధనల్లో మార్పులు చేస్తూ జీవోలు జారీ చేశామని అన్నారు. లే అవుట్లలో రోడ్లకు గతంలో ఉన్న12 మీటర్లకు బదులు 9 మీటర్లకు కుదిస్తూ సవరణ చేశామని చెప్పారు. 500 చ.మీ. పైబడిన స్థలాలు, నిర్మాణాల్లో సెల్లారుకు అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. టీడీఆర్ బాండ్ల జారీ కమిటీలో రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లు తొలగిస్తూ జీవో జారీ చేశామని తెలిపారు. రాష్ట్ర, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న స్థలాలు డెవలప్ చేసేందుకు 12 మీ.సర్వీస్ రోడ్డు ఏర్పాటు నిబంధన తొలగించినట్లు చెప్పారు. బహుళ అంతస్తుల భవనాల సెట్ బ్యాక్ నిబంధనల్లో మార్పులు చేశామన్నారు. వీటితో పాటు మరిన్ని నిబంధనలు సులభం చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. రియల్ ఎస్టేట్ అసోసియేషన్‌ల ప్రతినిధులతో చర్చించి తుది నిబంధనలు జారీ చేసినట్లు వివరించారు. తాజా ఉత్తర్వులతో రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం వేగం పుంజుకోనుందని మంత్రి నారాయణ ప్రకటించారు.

# టీటీడీ, ప్రభుత్వ వైఫల్యంతోనే తొక్కిసలాట

## : భూమన కరుణాకర్‌రెడ్డి



తిరుపతి,జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):- తొక్కిసలాట ఘటనకు టీటీడీ, ప్రభుత్వ వైఫల్యమే కారణమని వైసీపీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ నెలరోజులుగా వైకుంఠ ఏకాదశి పేరుతో సమీక్షలు నిర్వహించారే తప్పా ఆచరణలో తగిన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. టీటీడీలో పనిచేసే వారు తక్కువయ్యారని పర్యవేక్షించేవారు ఎక్కువ అయ్యారని అన్నారు. దర్శనాలకు సంబంధించిన అంశం పూర్తిగా తిరుమల అడిషనల్ ఈవో వెంకన్నకు సంబంధించిందని ఆయనకు చంద్రబాబు సేవ తప్ప భక్తుల సేవ కనబడటంలేదని విమర్శించారు. ఈ ఘటనలో అడిషన్ ఈవో వెంకన్నచౌదరితో పాటు ఎస్పీ, సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, ఈవోను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పూర్తి బాధ్యత వహించాలన్నారు. సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తానని చెప్పిన పవనానంద స్వామి దీనిపై మాట్లాడాలంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సమావేశంలో మేయర్ డాక్టర్ శిరీష, చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మోహిత్‌రెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన ఉండాలి : పురందేశ్వరి



పశ్చిమగోదావరి, జనవరి 10 (ఆర్ఎన్ఎ): చదువుతోపాటు విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నర్సాపురం వైఎన్ కళాశాల డైమండ్ జూబ్లీ వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పురందరేశ్వరి హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో సరస్వతి దేవి విగ్రహం ఆవిష్కరణ గావించారు. భోగి మంటలు వెలిగించి విద్యార్థులతో సంక్రాంతి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పురందరేశ్వరి మాట్లాడుతూ.. విద్యార్థులకు సమగ్రమంతమైన, వికాసవంతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు. సమాజ పరిస్థితులను తెలుసుకునే విధంగా విద్యాబోధన ఉండాలని చెప్పారు. చదువు అంటే పాఠ్యపుస్తకాలు, తరగతి గదులు , ర్యాంక్స్ మెడల్స్‌కే పరిమితం కాకూడదని తెలిపారు. సమాజాన్ని పట్టి పీడిస్తున్న రుగ్మతలను దూరం చేసే శక్తి చదువుకే ఉందని దగ్గుబాటి పురందరేశ్వరి పేర్కొన్నారు.ద

# ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు

**రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల**

**విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ**

**మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య**

**మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమన్న షర్మిల**





ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు. హోదా ఇస్తామని మోసం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు. "ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు. హోదా ఇస్తామని మోసం చేశారు. మొన్న మోదీ విశాఖ వచ్చినప్పుడు కనీసం విభజన హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడలేదు. విశాఖ స్టీల్ మీద ఎటువంటి ప్రకటన లేదు. ప్రైవేటీకరణ మీద వైఖరి ఏంటో చెప్పలేదు. ఉత్తరాంధ్ర-రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ నిధులు గురించి మాట్లాడలేదు. కడప స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడలేదు. అలాంటి పార్టీతో టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయి. ఇదెక్కడి న్యాయం. ఏపీ ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో చంద్రబాబుది సక్రమ సంబంధం అయితే... జగన్‌ది అక్రమ సంబంధం. బడుగు బలహీన వర్గాల ఓట్లతో గెలిచిన జగన్... రాజశేఖర్ రెడ్డి ఆశయాలను గంగలో కలుపుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు మతతత్వ బీజేపీని నిరంతరం వ్యతిరేకించారు. ఆయన వారసులమని చెప్పుకునే జగన్ బీజేపీతో ఎందుకు కొమ్ముకొస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి వారసుల్లో బీజేపీని వ్యతిరేకిస్తుంది నేను మాత్రమే. ఈ రాష్ట్రంలో బీజేపీ వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరం" అని షర్మిల పేర్కొన్నారు.

# వైఎస్ అభిషేక్ రెడ్డి కన్నుమూత



జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):- వైసీపీ నేత, వైఎస్ అభిషేక్ రెడ్డి కన్నుమూశారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. వైసీపీ అధినేత జగన్ కు అభిషేక్ రెడ్డి బంధువు అవుతారు. అభిషేక్ రెడ్డి భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు పులివెందులకు తరలిస్తున్నారు. పులివెందులలో ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. అంత్యక్రియల్లో జగన్, ఆయన భార్య భారతి

## టేకూరి యువ కిశోరం సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా

# విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

## :-అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు.



పాములపాడు డిసెంబర్ 10 రిపబ్లిక్ న్యూస్:- మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరావు ద్వితీయ కుమారుడు టేకూరి యువ కిశోరం సుబ్బారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, జడ్పీహెచ్ఎస్ లో చదివే విద్యార్థులకు పెన్నులు, టిఫిన్ బాక్సులు, తదితర మెటీరియల్ ఆయన పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు %ಆ% అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి శుభకార్యాలు చేయాలంటే, ఉన్నవాళ్లకు పిలిచి బర్తేలు ఫంక్షన్లు గ్రాండ్ గా చేయకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు వారికి అవసరమైన మెటీరియల్ ను, పండ్లు, పలహారాలను పెడితే వారు గర్వంగా ఎంతో సంతోషపడతారన్నారు. ఏ వ్యక్తి గొప్ప పేరు ప్రఖ్యాతలు పొందాలన్నా పేదవారికి సహకారం చేయడము, సమాజ సేవా కార్యక్రమాలు చేయడం వలన వస్తాయన్నారు. కనుక ప్రతి ఒక్కరూ పేదల ఆకలి తీర్చడానికి, పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్ఎం- కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు,వేంపెంట గ్రామ శ్రీనివాసులు, గాండ్ల సుబ్బారావు, గాండ్ల రాధాకృష్ణ, బొమ్మ రాజేష్ ,బోనపల్లె సత్య రాజు, వేమ రెడ్డి ,రత్నాకర్ మూల శేఖర్, బోనాల భాస్కర్,ఆదర్శ ,నాగేశ్వర నాయక్,మధు గౌడ్,చిన్న స్వామి ఆచారి, బోయ కృష్ణ, వడ్డే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా

# వైకుంఠద్వార దర్శనం








తిరుమల,జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):- తిరుమల శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలను తితిదే ప్రారంభించింది. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రధాన ఆలయంతోపాటు తిరుమల అంతటా 14 టన్నుల పుష్పాలు, 1.5 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో తోరణాలు, పుష్ప అలంకరణను తితిదే ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసింది. ఆలయ సమీపంలోని వైకుంఠంలో మహలక్ష్మి, విష్ణు అవతారాలతో ఏర్పాటు చేసిన నమూనా భక్తులను ఆకట్టుకుంటోంది. పలు రకాల పుష్పాలు, పండ్లతో ఏర్పాటు చేసిన వైకుంఠం నమూనా భక్తులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది. తిరుమలలో ఇలా ఏర్పాటు చేసిన పుష్పాలంకరణతో పాటు పూల మరిమళం భక్తులను ఆకట్టుకుంటోంది. ఎక్కడ చూసిన ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఇకపోతే వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని స్వామివారు స్వర్ణరథంపై మాడవీధుల్లో ఊరేగారు. గోవిందనామ స్మరణలు మార్మోగాయి. భక్తులు స్వామి రథాన్ని తిలకించి పులకించి పోయారు. స్వామిని చూసేందుకు భక్తులు పోటీపడ్డారు. ఇదిలావుంటే వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల దివ్యక్షేత్రం గోవిందనామస్మరణతో మారుమ్రోగింది. రాజకీయ, క్రీడా ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ వేంకటేశ్వరస్వామినిదర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం తెల్లవారుజాము నుంచే ప్రారంభం కాగా ముందుగా వీఐపీలకు దర్శనం కల్పించిన అనంతరం ఉదయం 8 గంటల నుంచి టోకెన్లు గల భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకుటుంబ సభ్యులు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, మాజీ సీఎం ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుందర, బాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ ), ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు.రు.

# ట్రూఅప్ చార్జీలు స్మార్ట్ మీటర్లు ఆదానితో సోలార్ ఒప్పందం రద్దు చేయాలి-సిపిఎం

కర్నూలు ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్) 2025 26 సంవత్సరాలకు సంబంధించి ఏ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై పంపిణీ సంస్థలు విద్యుత్ నియంత్రణ మండలి ద్వారా ప్రజలు అభ్యంతరాలు తెల్పడానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భవన్ ముందు జిల్లా కమిటీ సభ్యులు నగేష్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. డి.ఈ కి వినతి పత్రం అందించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రాముడు, నంద్యాల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు,వి.యేసురత్నం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ జిల్లా కమిటీ సభ్యులు ఎం.విజయ్ రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలోని పెద్దలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని, ట్రూ ఆఫ్ చార్జీలను సర్ చార్జీలను రద్దు చేస్తామని ప్రగల్బాలు పలికి నేడు అధికారంలోకి వచ్చాక ఆరు నెలల కాలంలోనే దాదాపు 18 వేల కోట్ల రూపాయలను ట్రూ అప్ సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపడానికి సిద్ధపడ్డారు ఇప్పటికే 6072 కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపారని







ఆరోపించారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టమన్న పెద్దమనిషి ఈరోజు వేగంగా రైతుల బోర్ల బావులకే కాకుండా ఇండ్లకు కూడా కావాల్సినన్ని స్మార్ట్ మీటర్లను కొని దొంగ దారిన బిగిస్తున్నారని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆదాని సోలార్ ఒప్పందం వల్ల జగన్మోహన్ రెడ్డికి 1750 కోట్ల ముడుపులు ముట్టాయని అమెరికాలో కేసు నమోదైనప్పటికీ మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం బిజెపి జనసేన ప్రభుత్వం ఆ అవినీతి ఒప్పందాన్ని రద్దు చేయకుండా కొనసాగించడానికి ఈ పెద్ద మనుషులు ఎన్ని ముడుపులు తీసుకున్నారని ప్రశ్నించారు. అలాగే విద్యుత్తు పంపిణీ సంస్థలు విద్యుత్ మిగులు భవిష్యత్తు అవసరాలపై తప్పుడు తడకలతో అంచనాలు రూపొందించడం సరైంది కాదు అలాంటి ప్రతిపాదనలను ప్రభుత్వం గుడ్డిగా ఆమోదించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన నియంత్రణ మండలి ప్రభుత్వము ప్రభుత్వం చెల్లించవలసిన సబ్సిడీలను కుదించి చూపి భవిష్యత్తులో సర్దుబాటు చార్జీలపై భారం మోపడానికి వాస్తవ విరుద్ధ ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచుతున్నారని ఈ ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల బడా కంపెనీలకు మేలు చేసే విద్యుత్ విధానాలు అమలవుతున్నాయి అన్నారు ప్రజలపై రోజురోజుకి పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల భారము భారీగా పెరిగిన నిరుద్యోగము పేదరికము తో సతమతమయ్య ప్రజలపై విద్యుత్ బారాలు వేయటం సిగ్గుచేటని అన్నారు. ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచిపోయాక నేడు అదనంగా చార్జీలు చెల్లించాలన్న గతంలో వేసిన ట్రోప్ చార్జీలను రద్దుచేసి కొత్తగా భారాలు వేయవద్దని, స్మార్ట్ మీటర్లను నిలిపివేయాలి ఆ ఒప్పందాన్ని రద్దు చేయాలని, ఆదాని సంస్థతో చేసుకున్న ఎఫ్ పి పి సి ఆర్ సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని 2025-2026 సంవత్సరంలో సర్దుబాటు చార్జీల పేరుతో ఒక్క రూపాయి కూడా ప్రజలపై భారం వేయవద్దని డిమాండ్ చేశారు. ప్రజలపై బారాలేస్తే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని మరో 2001 విద్యుత్ పోరాటాన్ని చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో సిపిఎం పార్టీ న్యూ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.నరసింహులు మాట్లాడారు. నగర కార్యదర్శి వర్గ సభ్యులు సుధాకరప్ప, ఓల్డ్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.ఎం.డి షరీఫ్, అబ్దుల్ దేశాయ్, రామకృష్ణ, యేసు, ఉశేన్ బాషా,శేషాద్రి, శ్రీను సత్యం.సాయి,మురళి, మహిళా నేతలు పి.ఎస్ సుజాత, కే.ఎస్ పద్మ,జయమ్మ,సావిత్రి,లక్మిదేవి, రెండు నగర కమిటీల సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలి

**- నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు**



కర్నూలు ప్రతినిధి జనవరి 10-(రిపబ్లిక్ న్యూస్): నగరంలో ప్రతి వీధిన పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం తెల్లవారుజామున బళ్ళారి చౌరస్తా, నరసింహా రెడ్డి నగర్, రోజ స్ట్రీట్, పాత ఈద్గా, సంపత్ నగర్, గాంధీ నగర్, పాత కంట్రోల్ రూం, తదితర ప్రాంతాల్లో కమిషనర్ విస్తృతంగా పర్యటించి, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. నగరంలో ప్రతి వీధిన చివరి వరకు పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, ప్రతి రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా పూడికతీత పనులు చేపట్టాలని కమిషనర్ పారిశుద్ధ్య తనిఖీదారులకు సూచించారు. పూడికతీత పనుల అనంతరం వాటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు డంప్ యార్డుకు తరలించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనులు నిర్వహించే క్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని, పారిశుద్ధ్యం లోపిస్తే సంబంధిత తనిఖీదారుడిదే బాధ్యతన్నారు. కార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు ముంతాజ్ వలి, మునిస్వామి, అనిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కె వి ఆర్ జూనియర్ కళాశాల కు ఎంపీ నిధుల నుంచి

# 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నా

**- ఎంపీ బస్తి పాటి నాగరాజు**












కర్నూలు ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్): నగరంలోని కె.వి.ఆర్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 29వ వార్షికోత్సవ వేడుకలలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల ప్రిన్సిపల్ జి లాలప్ప, DVEO పరమేశ్వర రెడ్డి, Rio గురువయ్య ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు. ముందుగా ప్రిన్సిపల్ వార్షిక నివేదిక లో కళాశాల ఈ సంవత్సరం సొంత అస్తిత్వం ఏర్పడిందని అందుకు అనేకమంది తోడ్పాటు అందించారు అని చివరగా గత కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీమతి సృజనా గారు అని ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్య అతిధి కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ కెవి ఆర్ జూనియర్ కళాశాల లో అందరూ పెద పిల్లలే అని వారి కష్టాలు తనకు తెలుసు అని, అధ్యాపకుడు గా పనిచేసిన తాను కెవి ఆర్ కళాశాల అభివృద్ధి కి కట్టుబడి ఉన్నా అని, అదనపు గదుల నిర్మాణానికి తన ఎంపీ నిధుల నుండి కళాశాల కు 10 లక్ష ల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించారు. కళాశాల అభివృద్ధికి నిత్యం కష్టపడుతున్న ప్రిన్సిపల్ గారిని అభినందించారు. విద్యార్థులు చక్కగా చదివి మంచి మార్కులతో పాస్ అయ్యి కళాశాలకు పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమం లో పాల్గొన్న DVEO గారు కష్ట పడి చదివితే ఉన్నత స్థితి కి చేరుకుంటారు అని తెలిపారు RIO గురువయ్య మాట్లాడుతూ గొప్పవారి ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూ పర్లను కట్టి పడేసాయి. కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ విద్యా పరిరక్షణ కమిటీ చైర్మన్ శ్రీ మాధవ నాయుడు గారు, విశ్రాంత ప్రిన్సిపాల్ కృష్ణ రెడ్డి, చెన్నయ్య, సుంకన్న, శ్రీమతి సరళ దేవి కరుణాకర్ ప్రభు చరణ్ లు పాల్గొన్నారు కార్యక్రమములో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని లు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా పాండురంగ స్వామి

# ఆలయంలో పూజలు నిర్వహించిన ఎం.పి బస్తిపాటి నాగరాజు దంపతులు



కర్నూలు ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్): వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని పాండురంగ స్వామిని ఎం.పి బస్తిపాటి నాగరాజు దంపతులు దర్శించుకున్నారు.. దర్శనం నిమిత్తం ఆలయానికి చేరుకున్న ఎం.పి దంపతులకు మేళతాలలతో స్వాగతం పలికారు.. అనంతరం వారు పాండురంగ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.. ఈ సంధర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవున్ని ప్రార్థించినట్లు తెలిపారు..

## కర్నూలు జిల్లా ప్రజలందరికీ

# వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు





కర్నూలు ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్):ఈరోజు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు నగరంలోని వెంకట రమణ కాలనీలో వెంకటేశ్వర దేవాలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్ వి మోహన్ రెడ్డి , వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులులిమరియు ఎస్ వి మోహన్ రెడ్డి సతీమణి ఎస్ వి విజయ మనోహరి మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి అనుబంధవిభాగాల అధ్యక్షులు రాఘవేంద్ర నాయుడు, బుల్లెట్ అంజి, చంద్ర శేఖర్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలివ్వాలి

## .సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప .



కర్నూల్ ప్రతినిధి జనవరి (రిపబ్లిక్ న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వో కార్యాలయాల ముందు ధర్నా చేయాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ లోని అర్బన్ ఎమ్మార్వో కార్యాలయం దగ్గర నగర కార్యవర్గ సభ్యులు ఎంబీసన్న అధ్యక్షతన ధర్నా జరిగినది ఈ ధర్నాకి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప హాజరై వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో పేదలు గుడిసెలు వేసుకొని దాదాపుగా రెండు సంవత్సరాల నుండి కాపురం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు వారందరికీ పట్టాలు ఇవ్వాలని నివసించే ప్రాంతంలో రోడ్లు మురికి కాలువలు కరెంటు మంచినీటి సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న పేదల సమస్యల పరిష్కారం కోసం ఏ రోజు మాట్లాడిన పాపాను లేదని రాష్ట్రంలోని పేదలకు సూపర్ సిక్స్ పేరుతో పథకాల పేర్లు చెప్పి మహిళలకు ఫ్రీ బస్సు 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి తల్లికి వందనం ఇలా అనేక పథకాలు ప్రజలకు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ప్రజలను మోసం చేసిందని మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతంలోని పేదలకు రెండు సెంట్లు స్థలం ఇస్తానని ఆ స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటిదాకా హామీల వైపు కనీసం రాష్ట్ర ప్రభుత్వం చర్చించినట్టు కూడా ఎక్కడ కనిపించడం లేదని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి హామీని అమలు చేయకపోతే ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏమనాలో అర్థం కావడం లేదు పేదలకు సొంతింటి కల నెరవేరే దాకా పేదల సమస్యలు పరిష్కారం అయ్యేదాకా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కర్నూలు నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావాలంటే బళ్లారి చౌరస్తా కొత్త బస్టాండు రాజ్ విహార్ సెంటర్ ప్రభుత్వ హాస్పిటల్ ఎదురుగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని కర్నూలు నగర ప్రజల దాహార్తిని తీర్చడానికి రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును తక్షణమే నిర్మాణం చేపట్టాలని హంద్రీ ప్రహరీ ఫెడ్వాల్ నిర్మాణం చేపట్టాలని అండర్ డ్రైనేజీ మురికి కాలువలు నిర్మాణం చేపట్టాలని ఈ సమస్యల కోసం మంత్రి ఎమ్మెల్యేలు కృషి చేయాలని నగరంలో నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి నగరంలో ని యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని ఆ వైపును పాలకులు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమం జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ నగర సహాయ కార్యదర్శులు జి చంద్రశేఖర్ డి శ్రీనివాసరావు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసులు నగర అధ్యక్షులు నాగరాజునగర కార్యవర్గ సభ్యులు నల్లన్నఏ ఐ టి యు సి నగర డిప్యూటీ కార్యదర్శి అంజి మహిళా సమాఖ్య నగర నాయకులు నాగేషమ్మ సులోచనమ్మ వెంకటేశ్వరమ్మ ధనలక్ష్మి మరియు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ధర్నా అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ నాయక్ వినతిపత్రం అందజేయడం జరిగినది.



# ట్రూ ఆప్ విద్యుత్ చార్జీలను తగ్గించాలని బహిరంగ విచారణ కమిటీ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా






**కర్నూలు. ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఆంధ్ర ప్రదేశ్ రెగ్యులేటరీ విద్యుత్ కమిషన్ బహిరంగ విచారణ కమిటీ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టడం జరిగినది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించగా ధర్నాను ఉద్దేశించి సిపిఐ నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడు నెలల కాలంలో ఈ రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలపై విద్యుత్ ఛార్జీల15432 వేల కోట్ల రూపాయలు బారాలు మోపడం చాలా దుర్మార్గమని వారన్నారు ఏపీఈఆర్ సి చైర్మన్ ఠాకూర్ రామ్ సింగ్ గారికి విద్యుత్ రెగ్యులేటర్ కమిషన్ నెంబర్ పివిఆర్ రెడ్డి గారికి నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలనలో 12 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడని జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేయడానికి ఏమాత్రం అర్హత లేదని తక్షణమే దిగిపోవాలని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచము అవసరమైతే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని రాష్ట్ర ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న చంద్రబాబు నాయుడు గద్దెనెక్కిన ఏడు మాసాలకే 15 432 కోట్ల రూపాయలు విద్యుత్ బారాల మోపి ప్రజలను మోసం చేసిందనీ కావున తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలందరూ కూడా పెంచినవిద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తున్నారని
పెంచే విధానాన్ని మానుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తక్షణమే
ట్రూ ఆఫ్ విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని మానుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తమరు తీసుకెళ్లాలని అలాగే %AP ERC% పరిపాలన భవనాన్ని కర్నూల్ లోనే కొనసాగించాలని అమరావతికి తరలించకూడదని చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు అనంతరం వినతి పత్రం చైర్మన్ అందజేయడం జరిగినది వినతిపత్రం ఇచ్చిన సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శులు .మహేష్ డి శ్రీనివాసరావు
నగర కార్యవర్గ సభ్యులు ఎం బిసన్న నల్లాన్నా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె శ్రీనివాసులు డి హెచ్ పి ఎస్ నగర కార్యదర్శి కుమార్ రాజా సిపిఐ నగర నాయకులు పుల్లయ్య తదితరులు చైర్మన్ కలిసిన వారిలో ఉన్నారు .

# ట్రూ ఆప్ చార్జీలను, పెంచిన కరెంట్ ఛార్జీలను రద్దు చేయాలి

**- ఆదానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి**

**-విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయం ముందు ధర్నా - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ**









కర్నూలు ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్): ట్రూ ఆప్ చార్జీలను, పెంచిన కరెంట్ ఛార్జీలను రద్దు చేయాలనీ, ఆదానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలనీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున డిమాండ్ చేశారు. అనంతరం కర్నూలు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దీన్నేదేవరపాడు రోడ్డు నుండి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. అనంతరం విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ ఠాకూర్ రామ షింగ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, అఖిల భారత రైతుకులి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు మాట్లాడుతూ టారిఫ్ ల పేరుతో విద్యుత్ వినియోగదారులపై మోపుతున్న అన్ని రకాల అదనపు ఛార్జీలను రద్దు చేయాలనీ ఇప్పటికే నాలుగు దఫాలుగా ట్రూ ఆఫ్, ఎఫ్.పి.పి.సి.ఏ పేర్లతో ఆర్థిక భారాలు మోపిన రాష్ట్ర ప్రభుత్వం మరోసారి మరోసారి వేలకోట్ల రూపాయల అదనపు భారాలు వేయడానికి బూటకపు విచారణ సాగిస్తున్న పరిస్థితుల్లో అన్ని రకాల ట్రూ ఆఫ్, ఎఫ్.పి.పి.సి.ఏ ఛార్జీలను రద్దు చేయాలని, ఇప్పటి వరకు వసూలు చేసిన వాటిని ప్రజలకు వెనక్కి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఒక యూనిట్ కి 2.49 పైసలు చేయించేందుకు చేసుకున్న ఒప్పందంలో 1750 కోట్ల రూపాయలు లంచం తీసుకున్నారన్న వార్తలు చూస్తున్నామని మరి అంతకుముందు ఒక యూనిట్ కి 4.50 పైసలకు చేసుకున్న ఒప్పందంలో ఇంకెన్ని కోట్లు అవినీతి జరిగి ఉంటుందని అన్నారు. ప్రభుత్వాలు ప్రజల మేలు కోసం కాకుండా ప్రైవేటు కంపెనీల లాభాల కోసం పనిచేస్తున్నాయని అన్నారు. కావున సోలార్, పవన్ విద్యుత్ ఉత్పత్తిని ప్రభుత్వమే చేయాలని ప్రజలపై వేసిన అన్ని రకాల విద్యుత్ టారిఫ్ అని రద్దు చేయాలని ముఖ్యంగా స్మార్ట్ మీటర్ల బిగింపును నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మణి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు, సహాయ కార్యదర్శులు వెంకటస్వామి, గోపాల్, పట్టణ పేదల సంఘం నాయకులు జోలాపురం రాజు, పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అఖండ, మహేంద్ర, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా నాయకులు రాము, రమణ, మౌలాలి, రవి, బ్రహ్మయ్య,దామోదర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**





కర్నూలు .ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్): సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు అని, పండుగల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకోవాలని , అప్పుడే భారతీయ సంస్కృతియొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు మండ్ల రాముడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, శివశంకర్ రెడ్డి, భజన మండలి సభ్యులు పి.శివారెడ్డి, పాపయ్యాచారి, ఎస్.వెంకటస్వామి, జనార్ధన రెడ్డి, డోలక్ మాష్టరు డి.బాబు, ఎన్.ఆంజనేయులు, ఒ.వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు, సి.రాము, సి.శేఖర్, ఎం.పవన్ కుమార్, జి.పుల్లయ్య, కె.మహేశ్, తోట రమేశ్, సురేందర్ రెడ్డి, శివ, పి.చిన్న స్వాములుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాడి రైతుల శ్రేయస్సు కోసమే గోకులం షెడ్ల నిర్మాణం

**- టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి**

**పలు గ్రామాల్లో గోకులం షెడ్లను ప్రారంభించిన అధికారులు**



వెంగళ రెడ్డి పేటలో గోకులం షెడ్డు ప్రారంభిస్తున్న దృశ్యం

బండి ఆత్మకూరు, జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):- పాడి రైతుల శ్రేయస్సు కోసమే ఎన్డీఏ ప్రభుత్వం మినీ గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టిందని టిడిపి మండల ఇన్చార్జి నందిపాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని వెంగళరెడ్డిపేట, కడమల కాల్వ గ్రామాల్లో గోకులం షెడ్ల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి, ఏపీవో వసుధ, పశువైద్యాధికారిని అనూష, గౌసియా బేగంలు ఆయా గ్రామాల ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి స్థానిక గ్రామ సర్పంచులు పల్లె నాగమణి, మేరి పుష్పాంజలిల చేతుల మీదుగా గోకులం షెడ్లను ప్రారంభించారు. అలాగే సంత జూటూరు, ఈర్న పాడు, పెద్ద దేవాళాపురం,భోజనం, నారాయణాపురం గ్రామాల్లో గోకులం షెడ్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రాగాల వెంకటరమణ, టిడిపి నాయకులు వెంకటాపురం శ్రీనివాసులు, మద్దిగారి బలరాముడు తోట శివయ్యలతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మినీ గోకులం షెడ్ల నిర్మాణం పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. వీటి నిర్మాణం వల్ల గ్రామాల్లో పాడి పరిశ్రమ మరింత వృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మద్ది గారి భూపాల్ నాయుడు, పాపయ్య, లక్ష్మి రెడ్డి, రామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ రామచంద్రుడు, టెక్నికల్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ ఆటోలను కొనసాగించాలి

**డ్రైవర్లకు పని భద్రత కల్పించాలని, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు డిమాండ్.**




కర్నూలు ప్రతినిధి జనవరి 10 (రిపబ్లిక్ న్యూస్) : కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె కాలపు ఒప్పంద జీవోలను అమలు చేయాలని, క్లాప్ ఆటోలను కొనసాగించి క్యాబ్ డ్రైవర్లకు పని భద్రత కల్పించాలని, ఆంధ్ర క్లాప్ డ్రైవర్ల 7నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఓల్డ్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయము ముందు సిఐటియు నగర క్లాప్ డ్రైవర్ల కార్యదర్శి రఘుశేఖర్ అధ్యక్షతన ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ నగర కార్యదర్శి మారెళ్ళ విజయ రామాంజనేయులు, నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ ఉపాధ్యక్షులు మైమూద్, ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు కుమార్ పాల్గొని మాట్లాడుతూ కర్నూలు నగర పరిధిలో పనిచేసే క్లాప్ డ్రైవర్లకు 7 నెలలుగా పెండింగ్లో జీతాలు ఉండటం వలన కార్మికుల కుటుంబాల గడవగా చాలా అవస్థలు పడుతున్నారని తెలిపారు, కర్నూలు నగరంలో ఉండే 52 వార్డులు చెత్త లేని నగరంగా పరిశుభ్రంగా ఉన్నాయంటే క్లాప్ డ్రైవర్ల కష్ట ఫలితమేనని గుర్తు చేశారు, గత వైసిపి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పేరుతో ఆటోలకు డ్రైవర్లను రిక్రూట్మెంట్ చేసుకుని అగ్రిమెంట్ ప్రకారం రూ :-18500 జీతం ఈఎస్ఐ, పిఎఫ్, కార్మిక చట్టాల అమలు చేస్తామని చెప్పి బినామీ ఏజెన్సీ లతో కార్మికుల కడుపు కొట్టారని విమర్శించారు, గతంలో కార్మికుల పోరాటం వలన కమిషనర్ జోక్యం చేసుకొని కొంత పెండింగ్ జీతాలు ఇచ్చి ఇప్పటినుండి జీతాల బాధ్యత నాదేనని ఒప్పుకుని పని చేయించుకుని కార్మికులను మోసం చేశారని తెలిపారు, సమ్మె కాలంలో కార్మికుల పోరాటాలకు మద్దతుగా నిలబడిన తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారం వచ్చే 8నెలలు కార్మికుల సమస్యల పరిష్కారం కాకపోవడం దారుణమన్నారు, ఈ ప్రభుత్వం ప్రజల పైన భారాలు వేయకుండా చెత్త పనులను రద్దు చేయడం మంచి పరిణామయిన క్లాప్ ఆటోలకు విధి విధానాల అమలు చేయకపోవడం, కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు క్లాప్ ఆటోలను తీసేసి కాంట్రాక్టు పద్ధతిలో మా ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుంటామని బహిరంగ ప్రచారం చేస్తున్నారని తెలిపారు, క్లాప్ ఆటో లను తొలగిస్తామంటే ఓట్లు వేసినా కార్మిక కుటుంబాలకు పోషణ ఎలా జరుగుతుందని మాత్రం ఆలోచన చేయడం లేదని బాధ వ్యక్తం చేశారు,గత ప్రభుత్వం కార్మికులను మోసం చేసినందుకే ఇంటికి పంపించారని ఈ ప్రభుత్వమైనా చొరవ తీసుకొని కార్మికుల సమ్మె కాలపు ఒప్పందాలు అమలు పెండింగ్ జీతాలు ఇప్పించి, అగ్రిమెంట్ ప్రకారం 24 వేల రూపాయల జీతాన్ని ఇప్పించి, ఈఎస్ఐ,పిఎఫ్, వీక్లీ ఆఫ్ లు అమలు చేసి పని భద్రత కల్పించి కార్మికుల పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు,లేని పక్షాన కార్మికులకు న్యాయం జరిగేంత వరకు సిఐటియు పోరాటం చేస్తుందని హెచ్చరించారు, ధర్నా కార్యక్రమం ముగిసిన తరువాత కార్మిక శాఖ అధికారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా. స్వామివార్ల గ్రామోత్సవం

**ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్న భక్తులు.**

**ముక్కోటి ఏకాదశి వేడుకలు**

**అలరించిన చిన్నారుల కోలన్న ఆటలు.**



**వెలుగోడు జనవరి 10**
**రిపబ్లిక్ న్యూస్**
ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని వెలుగోడు పట్టణంలో భక్తులు అంగరకంగా వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. వెలుగోడు పట్టణ చెన్నకేశవ స్వామి ఆలయమునందు ముక్కోటి ఏకాదశి నీ పురస్కరించుకొని భక్తులు తెల్లవారుజాము నుండి ఉత్తర ద్వారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ ఆధ్వర్యంలో చిన్న పిల్లలతోనిర్వహించిన కోలన్న ఆటలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.

# ఈర్నపాడులో ముమ్మరంగా పారిశుధ్య పనులు



← పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న సెక్రటరీ సుజాత

బండి ఆత్మకూరు, జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):- మండలం పరిధిలోని ఈర్నపాడు గ్రామంలో పారిశుధ్య పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శుక్రవారం గ్రామ సర్పంచ్ వెంకట లక్ష్మమ్మ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పంచాయితీ సెక్రెటరీ సుజాత పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ఇళ్ళ ముందున్న రోడ్ల పై నీరు పోయరాదని సూచించారు. తర్వాత పారిశుధ్య కార్మికులు మురుగు కాల్వల్లో పేరుకు పోయిన మురుగును తొలగించి శుభ్రం చేశారు. వీధుల్లో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగించి పారిశుధ్య పనులు చేపట్టారు.

# ‘డాకు మహారాజ్’ రిలీజ్ ట్రైలర్ బాలయ్య అరాచకం అంతే..!




నందమూరి బాలకృష్ణ హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కిన ‘డాకు మహారాజ్’ సినిమా నుంచి మరో ట్రైలర్ విడుదలైంది. ప్రేక్షకుల్లో మరింత ఉత్తేజాన్ని నింపేందుకు రిలీజ్ ట్రైలర్ పేరిట మరో వీడియోను మేకర్స్ విడుదల చేశారు. బాలయ్య యాక్షన్, బీజీఎం, డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. ఇప్పటికే విడుదలైన మొదటి ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు పెంచేసిన చిత్రం యూనిట్.. తాజాగా విడుదలైన రిలీజ్ ట్రైలర్‌తో మరింత హైప్‌ను క్రియేట్ చేశాయి. కాగా, ఆదివారం నాడు (ఈ నెల 12న) ఈ చిత్రం విడుదల కానున్న విషయం తెలిసిందే. తమన్ మ్యూజిక్ అందించిన ఈ మూవీని సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ పై నాగవంశీ నిర్మించారు. బాలకృష్ణ సరసన శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్, ఊర్వశి రౌతేలా హీరోయిన్లుగా నటించారు.ఇక అనంతపురంలో గురువారం జరగాల్సిన డాకు మహారాజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్.. తిరుపతి దుర్ఘటన నేపథ్యంలో రద్దు అయిన విషయం తెలిసిందే. దాంతో ఈరోజు సాయంత్రం హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ హెూటల్ లో ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు మేకర్స్.



# ఒక్క హీరోయిన్ కోసం ఇద్దరు హీరోల సీరియస్ లవ్ వార్..!

ఈమధ్య కాలంలో వెండి తెరపై ప్రేమ కథలు రావడం చాలా అరుదుగా మారింది. ముఖ్యంగా స్టార్ హీరోలు పూర్తి యాక్షన్ సినిమాలు చేస్తున్న నేపథ్యంలో లవ్ మూవీస్ కొరత ఏర్పడింది. గతంలో ఎక్కువగా వచ్చిన ట్రై యాంగిల్ లవ్ స్టోరీ సినిమాలు అసలు కనిపించడం లేదు. ఆ గ్యాప్‌ను ఫిల్ చేయడానికి బాలీవుడ్ స్టార్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ప్రస్తుతం రూపొందిస్తున్న భారీ లవ్ అండ్ యాక్షన్ మూవీ ‘లవ్ అండ్ వార్’. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్, ఆలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. వచ్చే ఏడాది మార్చి నెలలో ఈ సినిమాను విడుదల చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. బాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ ట్రై యాంగిల్ లవ్ స్టోరీ మూవీలో రణబీర్ కపూర్ విలన్‌గా కనిపించబోతున్నాడు. ప్రస్తుతం రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ మధ్య సాగే అతి పెద్ద యాక్షన్ సన్నివేశం చిత్రీకరణ జరుపుతున్నారు. ఇద్దరు హీరోల మధ్య సాగే ఈ లవ్ వార్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ తనదైన మార్క్‌తో ఈ యాక్షన్ సీన్స్‌ను రూపొందిస్తున్నాడట. భారీ మొత్తంలో ఈ యాక్షన్ సన్నివేశం చిత్రీకరణకు ఖర్చు చేస్తున్నారు అని సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు సంజయ్ లీలా భన్సాలీ ఎక్కువగా పీరియాడిక్ డ్రామా, యాక్షన్ డ్రామా సినిమాలు చేశాడు. కానీ మొదటి సారి ఒక ట్రై యాంగిల్ లవ్ స్టోరీతో రాబోతున్నాడు. కథలో ఉండే ట్విస్ట్‌లతో పాటు దర్శకుడు చూపించే స్క్రీన్ ప్లేతో సినిమా సూపర్ హిట్ కావడం ఖాయం అనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. లవ్ అండ్ వార్ టైటిల్‌లోనే కథను సగానికి పైగా చెప్పేశాడు. సినిమాలో ప్రేమ ఉంటుంది.. ఆ ప్రేమ కోసం వార్ జరుగనుందని క్లియర్‌గా ఉంది. కనుక లవ్ సీన్స్‌తో పాటు సినిమాలో రణబీర్ కపూర్, ఆలియా భట్ మధ్య వచ్చే యాక్షన్ సన్నివేశాలు అత్యంత కీలకంగా ఉంటాయని తెలుస్తోంది. రణబీర్ కపూర్, ఆలియా భట్ జంటగా నటించిన సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్న నేపథ్యంలో ఈ సినిమాకు ఎలాంటి స్పందన దక్కుతుంది అనేది చూడాలి. ఈ సినిమాలో రణబీర్ కపూర్, ఆలియా భట్‌ల పాత్రలు ఎలా ఉంటాయి, వారి మధ్య సంబంధం ఏ విధంగా ఉంటుంది అనే విషయాలు తెలుసుకునేందుకు చాలా మంది ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడం కోసం సంజయ్ లీలా భన్సాలీ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు. మార్చి 20, 2026న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఈ ఏడాది ద్వితీయార్థంలో సినిమా షూటింగ్ ముగించనున్నారు.




# నేటి నుంచి ఓటీటీలో అల్లరి నరేశ్ ‘బచ్చల మల్లి’

%అల్లరి నరేశ్, అమృత అయ్యర్ హీరోహీరోయిన్లుగా నటించిన మాస్ యాక్షన్ మూవీ ‘బచ్చల మల్లి’ ఓటీటీలోకి వచ్చేసింది. సంక్రాంతి కానుకగా నేటి నుంచి ‘ఈటీవీ’ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. సుబ్బు మంగదేవి దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 20న రిలీజ్ అయింది. నెల రోజులు కూడా కాకుండానే అప్పుడే ఓటీటీకి వచ్చేసింది.చిన్నప్పటి నుంచి ఎంతో చురుకైన బచ్చల మల్లికి తండ్రి అంటే ఎంతో ఇష్టం. అయితే, తండ్రి తీసుకున్న ఓ నిర్ణయంతో బచ్చల మల్లి చిన్న వయసులోనే చెడు దారి పడతాడు. కాలేజీ చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టి ట్రాక్టర్ నడుపుతుంటాడు. గొడవల్లో దూరుతుంటాడు. ఈ క్రమంలో అతడి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) ప్రవేశిస్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందనేది ఈ మూవీ కథ.

# మరోసారి ప్రేక్షకుల ముందుకు ఆదిత్య ఓం



లాహిరి లాహిరి లాహిరి సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిశాడు ఆదిత్య ఓం. ఆ తర్వాత తెలుగులో పలు చిత్రాల్లో నటించిన ఈ యాక్టర్ 2023లో నాతో నేను సినిమాలో కీలక పాత్రలో నటించాడు. 2024లో పాపులర్ టీవీ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 8లో కూడా సందడి చేశాడు. డైరెక్టర్ కమ్ ప్రొడ్యూసర్ కూడా అయిన ఈ నటుడు ప్రస్తుతం బందీ సినిమాలో నటిస్తున్నాడు. ఈ మూవీలో ప్రకృతిని నాశనం చేస్తున్న కార్పొరేట్ కంపెనీలకు మద్దతుగా నిలిచే పాత్రలో ఆదిత్య ఓం కనిపించనున్నాడు. కార్పొరేట్ కంపెనీలకు న్యాయ సలహాదారుగా వ్యవహరించే పాత్రను పోషిస్తుండగా.. అతడిని అడవిలో వదిలేస్తే ఏం జరుగుతుంది..? అతడు ప్రకృతిని ఎలా కాపాడుతాడనే కాన్సెప్ట్‌తో సినిమా ఆసక్తికరంగా ఉండబోతుందని మేకర్స్ వెల్లడించారు. ఆదిత్య ఓం ఈ సినిమాలో ఎలాంటి డూప్స్ లేకుండా సొంతంగా యాక్షన్ సీక్వెన్స్‌లో కనిపించబోతున్నారని తెలియజేశారు. ఈ చిత్రానికి తిరుమల రఘు దర్శకత్వం వహిస్తున్నాడు. గల్లీ సినిమా బ్యానర్‌పై వెంకటేశ్వర్ రావు దగ్గు, తిరుమల రఘు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నా మాట సూటిగా.. బాట ముక్కు సూటిగా..! బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ కాబోతుంది. ఈ సినిమాను సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సూర్యదేవర నాగవంశీ నిర్మించాడు. థమన్ మ్యూజిక్ అందించిన ఈ సినిమాలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధ శ్రీనాథ్, ఊర్వశి రౌతెలా హీరోయిన్స్ గా నటించాడు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ అసలైతే గురువారం అనంతపురంలో ప్లాన్ చేయగా తిరుమలలో వైకుంఠ ఏకాదశి టోకెన్స్ కోసం జరిగిన తొక్కిసలాట వల్ల ఈవెంట్ వాయిదా వేసుకున్నారు. ఇక రిలీజ్ ముందు ఈవెంట్ చేయాలని లేటెస్ట్ గా హైదరాబాద్ లోనే చిత్ర యూనిట్ సమక్షంలోనే ఈవెంట్ నిర్వహించారు. ఇక ఈ ఈవెంట్ లో నట సింహం నందమూరి బాలకృష్ణ తన ఎనర్జిటిక్ స్పీచ్ తో అలరించారు. ముందు మైక్ అందుకున్న బాలయ్య తిరుమల తొక్కిసలాట ఘటన ఎంతో కలచివేసిందని అన్నారు. ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నా అని అన్నారు. ఈ ఘటన వల్ల అనంతపురంలో చేయాల్సిన వేడుక రద్దు చేశామని అన్నారు. నా అభిమానులు క్రమశిక్షణ కలిగిన సైనికులని అన్న బాలయ్య మా నిర్ణయాన్ని వారు గౌరవించాలని అన్నారు. ఇన్ని లక్షల కోట్లమంది అభిమానులను పొందడం పూర్వ జన్మ సుకృతమని అన్నారు. ఈ సందర్భంగా జన్మనిచ్చిన తండ్రి, గురువు, దైవం అయిన నందమూరి తారక రామారావుకి కృతజ్ఞతలు తెలిపారు బాలకృష్ణ. నన్న గారి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఆయన మాదిరిగానే ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేస్తూ వస్తున్నానని గుర్తు చేశారు. అఖండ, వీరం సింహారెడ్డి, భగవంత్ కేసరి సినిమాలను ఆదరించారు. అప్పట్లో ఆదిత్య 369 లో నేను చేసిన కృష్ణదేవరాయల పాత్ర చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు బాలకృష్ణ. ఐతే అలాంటి పాత్ర మళ్లీ చేయాలనే ఆలోచనతోనే డాకు మహారాజ్ కథ అచ్చింది. రిలీజ్ అయిన ట్రైలర్ కు మంచి స్పందన వచ్చింది. నా నుంచి అభిమానులు, ప్రేక్షకులు ఏం కోరుకుంటారో అందుకు తగినట్టుగానే ట్రైలర్ ఉంది. దర్శకుడు బాబీ, కెమెరా మెన్ విజయ్ కన్న ప్రాణం పెట్టి పని చేశారని అన్నారు బాలకృష్ణ. అది ఎలా ఉంటుందో చూస్తారు..! థమన్ సంగీతం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అఖండ తరహాలో మరోసారి అద్భుతమైన సంగీతం ఇచ్చాడని అన్నారు. ప్రతిభ గల కథానాయికలు ప్రయా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ మంచి పాత్రలు చేశారు. యానిమల్ రాకముందే బాబీ డియోల్ ని ఈ సినిమాకు తీసుకున్నాం. ఆయన రోల్ చాలా బాగుంటుందని అన్నారు బాలయ్య. సంక్రాంతికి నా సినిమాలన్నీ ఘన విజయం సాధించాయి. ఈ సంక్రాంతికి వస్తున్న డాకు మహారాజ్ కూడా ఘన విజయం సాధిస్తుందని మీరు ఎంత ఊహించుకుంటున్నారో దానికి మించే ఈ సినిమా ఉంటుందని అన్నారు బాలయ్య. నా మాట సూటిగా ఉంటుంది.. నా బాట ముక్కుసూటిగా ఉంటుంది.. నాకు నేనే పొగరు.. నాకు నేనే ధైర్యం.. ఒకరి కీర్తి నేను మొయ్యను.. నన్ను నేను మలచుకున్న మహారాజ్ ని నేను అంటూ ఫ్యాన్స్ ని ఉత్తేజపరచే స్పీచ్ తో అలరించారు బాలకృష్ణ.

# అందుకు సంతోషిస్తున్నాను..
## ‘గేమ్ ఛేంజర్’పై చిరంజీవి ఆసక్తికర ట్వీట్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ప్రముఖ దక్షిణాది దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కిన ‘గేమ్ ఛేంజర్’ సినిమా ఈరోజు ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఎన్నో అంచనాలతో రిలీజ్ అయిన ఈ సినిమా మిక్స్ టాక్ ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రంపై మెగాస్టార్ చిరంజీవి ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. ‘గేమ్ ఛేంజర్’లో తన కుమారుడు రామ్ చరణ్ నటనకు దక్కుతున్న ప్రశంసల పట్ల చిరు హర్షం వ్యక్తం చేశారు. “అప్పన్న, రామ్ నందన్ గా రామ్ చరణ్ చాలా బాగా నటించాడని ప్రశంసలు అందుకున్నందుకు సంతోషిస్తున్నాను. ఈ సినిమాలో నటించిన ఎస్‌జే సూర్య, అంజలి, కియారా అద్వానీలకు అభినందనలు తెలుపుతున్నాను. ముఖ్యంగా దర్శకుడు శంకర్, నిర్మాత దిల్ రాజు.. ఒక మంచి పొలిటికల్ డ్రామాకు ఎలాంటి నటులను తీసుకోవాలో అలాంటివారిని తీసుకొని ‘గేమ్ ఛేంజర్’ను అందించారు. మీ అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు” అంటూ చిరు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.



# భూ సమస్యలకు సత్వర పరిష్కారం చూపండి







## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, జనవరి 10, రిపబ్లిక్ న్యూస్ :- భూమి రికార్డులలో మ్యూటేషన్ల దిద్దుబాటు, రెవెన్యూ సదస్సుల్లో భూ పరిష్కార నిమిత్తం స్వీకరించిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నిర్ణీత కాలపరిమితి లోగా పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల తాసిల్దార్లు, ఆర్డీఓలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తో కలిసి భూ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. డిఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, అన్ని మండలాల తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ భూమి రికార్డులలో మ్యూటేషన్ల దిద్దుబాటు కోసం పెండింగ్లో ఉన్న దరఖాస్తులతో పాటు రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను కూడా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, పాములపాడు, నందికొట్కూర్, నంద్యాల అర్బన్, రూరల్ పాణ్యం, పగిడ్యాల తదితర మండలాల్లో విఆర్ఓ, తాసిల్దార్, ఆర్డీఓ లాగిన్ లలో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ ట్రాన్సాక్షన్ దరఖాస్తులను క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రెవెన్యూ సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు నమోదు చేయడంతో పాటు 45 రోజుల్లో రీసర్వే నిర్వహించి భూ సమస్యలను పరిష్కరించాలన్నారు.

అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను కూడా పెండింగ్ లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్లో ఉన్న కోర్టు కేసులకు కౌంటర్ వేయడంతో పాటు కోర్టు మధ్యంతర, తుది ఉత్తర్వులను ఖచ్చితంగా అమలు పరచాలన్నారు. పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పైలెట్



ప్రాతిపదికన గ్రామాన్ని ఎంపిక చేసుకుని గ్రామ సరిహద్దులు, ప్రభుత్వ భూమి సరిహద్దులు గుర్తించి రీసర్వే పనులు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామసభ నిర్వహించే రోజు గ్రామస్తులందరికీ తెలిసేలా ముందుగానే టామ్ టామ్ వేయించి విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొన్న

## టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్



**నంద్యాల డిసెంబర్ 10( రిపబ్లిక్ న్యూస్):-** వైకుంఠ ఏకాదశి పండుగను పురస్కరించుకొని నేడు నంద్యాల పట్టణ పరిధిలోని సంజీవనగర్ గేట్ రామాలయంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ని , గుడిపాటి గడ్డ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలను సందర్శించి, స్వామి వారిని దర్శించుకొని వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయాలను సందర్శించడం చాలా సంతోషంగా ఉందని కలియుగ దేవుడు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఈ వైకుంఠ ఏకాదశి అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అలాంటి వారికి దేవుని కరుణ కటాక్షం ఎల్లవేళలా ఉంటాయన్నారు . అలాగే ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరం ఎన్ఎండి ఫయాజ్ ని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించే స్వామివారి ప్రసాదాలను అందజేశారుఈ కార్యక్రమంలో సంజీవనగర్ గేట్ రామాలయం నందు భగవత్ సేవా సమాజ్ ప్రెసిడెంట్ సూరయ్య, మధు, శ్రీనివాసులు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , కామిని మల్లికార్జున , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, ఉప్పరి సురేష్ కుమార్ , అశోక్ కుమార్ , మారుతి ప్రసాద్ , గుడిపాటి గడ్డ శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ నందు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , చిన్నంశెట్టి శ్రీనివాసులు , బోయ రామకృష్ణ , మిడత మురళి , మిడత పురుషోత్తం , మెగా నాగరాజు , సింహాద్రి సురేష్ బాబు , దండే నాగరాజు , పాపిశెట్టి మధు , గొల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు

# మహానందిలో వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**- కోదండ రాముడికి లక్ష పుష్పార్చన**

**- హనుమద్వాహనంపై ఉత్తర ద్వారంలో కొలువుదీరిన సీతారాములవారు**





మహానంది,జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్): వైకుంఠ ఏకాదశి సందర్భంగా మహానందిలో కొలువైన శ్రీ సీతా సమేత కోదండ రాములవారికి శుక్రవారం లక్ష పుష్పార్చన పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. నంద్యాల పార్లమెంటు మాజీ సభ్యుడు పోచా బ్రహ్మానంద రెడ్డి దంపతుల ఆర్థిక సహకారంతో వేకువజామున నుంచి విశేష పూజలు చేపట్టారు. అందులో భాగంగా శ్రీ సీతా సమేత కోదండ రాములవారిని హనుమద్వాహనంపై కొలువు తీర్చి గ్రామోత్సవంగా తీసుకొని వచ్చి ఉత్తర ద్వారంలో కొలువు చేశారు. కోదండ రామాలయం ముఖ్య అర్చకులు వనిపెంట ప్రకాశం శర్మ, వేద పండితులు రవిశంకర్ అవధాని, పండితులు, అర్చకులు ఆధ్వర్యంలో ముందుగా స్వామి అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం దాతల సహకారంతో ఉత్తర ద్వారంలో కొలువైన వైకుంఠ వాసునికి మహా మంగళ హారతులు చేపట్టారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమంలో ఆలయ ఏఈవో ఎర్రమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీశైలం శ్రీనివాసులు, మహానంది శ్రీనివాసులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు ఆలయ ప్రాంగణాల్లో ఫాగింగ్

**మహానంది, జనవరి 10, (రిపబ్లిక్ న్యూస్):** మహానందీశ్వర స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు దోమల బెడద నుంచి రక్షణ కల్పించడంలో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయ పరిసరాల్లో ఫాగింగ్ చేయించారు. ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి పారిశుధ్య సిబ్బంది ఆలయ రాజగోపురం ప్రాంగణాలతో పాటు మాడవీధుల్లో ఫాగింగ్ చేయించారు. ఇదిలా ఉండగా దోమల అధికంగా ఉన్నాయని నిత్యం ఫాగింగ్ చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.. సి పి ఐ



మహానంది, జనవరి10, (రిపబ్లిక్ న్యూస్): అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సి పి ఐ ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయ్ ,మహానంది మండల కార్యదర్శి సామేలుల ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని కోరారు. ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల రుణాన్ని మంజూరు చేయాలని కోరారు. అనంతరం వి ఆర్ ఓ చలమయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మహిళా నాయకురాలు మహేశ్వరమ్మ, రామేశ్వరయ్య, బాషా,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మినీ గోకులం షెడ్లు ప్రారంభం



మహానంది, జనవరి10, (రిపబ్లిక్ న్యూస్): నంద్యాల జిల్లా, మహానంది మండలం లో మినీ గోకులం షెడ్లను శుక్రవారం ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. బొల్లవరం,తిమ్మాపురం గ్రామాలలో నిర్మించిన షెడ్ లను ఎంపిపి బుడ్డారెడ్డి గారి యశశ్విని,కె సి కె నాల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, జడ్ పి టి సి మహేశ్వర రెడ్డి లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులకు మంచి అవకాశమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మహమ్మద్ దౌల, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ క్రాంతి కుమార్, వెటర్నరీ డాక్టర్ కరుణాకర్, ఈఓఆర్డీ నాగేంద్రుడు,ఏపీఓ మనోహర్, మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మధు, నరాల మౌళీశ్వర రెడ్డి,రాజా,సుదర్శన్ రెడ్డి, పాడి రైతులు, ఉపాధి, వెటర్నరీ సిబంది,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర మంత్రి టిజి భరత్ కుమార్తె రిసెప్షన్ వేడుక









కర్నూలు ప్రతినిధి జనవరి10 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు నగరంలోని ఎస్ ఏ పి క్యాంపులో నిర్వహించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కుమార్తె రిసెప్షన్ వేడుక వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూలుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి నూతన దంపతులను ఆశీర్వదించారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, బి.వి జయ నాగేశ్వర్రెడ్డి, పల్లె



సింధూర రెడ్డి, మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డి, పరిటాల సునీత, ప్రముఖ నాయకులు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, అధికారులు హాజరయ్యారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com